# శిక్ష

సుమన



"హల్లో శంకర్"

ఉలిక్కిపడి చూశాడు శంకరం.

వేగంగా దూసుకుపోతున్న చెవర్లెట్ సడన్ బ్రేక్ పడేసరికి జుయ్యి యిచ్చి ఆగిపోయింది. అందులోనుంచి బంగారు పిచికలా ..యటకు వచ్చాడు భాస్కర్రావు.

భాస్కర్రావుని చూడగానే శంకరం ఆశ్చర్యపోయాడు.

ఆశ్చర్యాన్ని గమనించాడు కాబోలు "ఏమిటి ఆశ్చర్యపోతున్నావ్- గుర్తుపట్ట లేదా? నేను భాస్కర్రావుని కారెక్క యింటికి పోదాం" అన్నాడు నవ్వుతూ.

శంకరం మళ్ళా మాట్లాడటానికి అవకాశం లేకుండా లాక్కెళ్ళి కారులో కూర్చోపెట్టి స్టార్టు చేశాడు. కారు చాల మెత్తగా ఊయల ఊగుతూ పోతోంది. చెవర్లెట్‌లో వున్న సుఖానికి తేలుతూ అడిగాడు భాస్కర్రావు "మద్రాసు నుంచేనా?"

"అవును" అన్నాడు శంకరం.

కారు యింకా కొంచం స్పీడు అందుకుంది. తనవంక వింతగా చూసే వాళ్ళను చూసి మరింత గర్వంగా ఊగుతోంది. చెవర్లెట్ స్టీరింగ్ ముందు కూర్చున్న భాస్కర్రావు వంక పరిశీల నగా చూశాడు శంకరం. భాస్కర్రావు కొంచం లావయ్యాడు. బాగా తెల్ల బడ్డాడు. అంతకు ముందు భాస్కర్రావ్ ముఖం స్వచ్ఛంగా వుండేది. ఇపుడు అతిశయం కనబడుతోంది. డబ్బున్న వాడికి వుండవలసిన కొన్ని ప్రత్యేక లక్షణాలు వున్నాయి.

"భాస్కర్రావు చాలమారిపోయాడు, అనుకున్నాడు శంకరం.

"నువ్వు మద్రాసు వెళ్ళిపోయిన తర్వాత యిక్కడ చాల మారి పోయాయి" అన్నాడు యధాలాపంగా భాస్కర్రావు.

అతని ముఖంలోకి చూశాడు శంకరం.

"అందులో నేను కాంట్రాక్టరునయి లక్షాధికారి కావడం ఒకటి. అమ్మ చచ్చి పోవడం రెండు" అన్నాడు మళ్ళీ.

ముసలావిడ చచ్చిపోవటం ఆశ్చర్యం ఏమీలేదు. కాని భాస్కర్రావు లక్షాధికారి కావటం ఆశ్చర్యమే. పైగా అదేదో జోక్ అయినట్లుగా చాల తేలి కగా చెబుతున్నాడు.

"ఈదేశంలో కాంట్రాక్టరు అయితే చాలు లక్షలు వాటంతటఅవే వెతు క్కుంటూ వస్తాయి" అన్నాడు. భాస్కర్రావు.

శంకరం ఆలోచనలో పడ్డాడు. స్మృతులు పేరు కొంటున్నాయి.

నాలుగు సంవత్సరాల క్రితం ఓ స్మృతి: భాస్కర్రావు చాల సామాన్య మైన మనిషి. ఓ మామూలు ఉద్యోగి. కథల్లోలానే అతనికి ఓ అందమైన చెల్లెలు కరుణ. భాస్కర్రావు చాల మంది అన్నయ్యలలానే ఆమెను ఎక్కువగా ప్రేమించేవాడు. వాళ్ళిద్ద రకూ వండిపెట్టటానికే బ్రతికి వున్న ట్లుగా ఓ ముసలి తల్లి వుండేది. అప్పుడతను వాళ్ళ యింటి ఓ గదిలో అద్దెకు వుంటూవుండేవాడు. కరుణచాల అందంగా చలాకీగా సోషల్‌గా మూవ్ అవుతూ వుండటంవలన తనకు చాలా తేలికగా పరిచయం అయింది. ఆమె లోని చలాకీతనం చూసి తను మురిసి పోయేవాడు, కరుణ తన దగ్గరనుంచి రోజూ పుస్తకాలు తీసుకొని చదువుతూ అవి చదివిన తర్వాత అపుడపుడు తన

గదిలోకివచ్చి వాటిని గురించి చర్చించుతూవుండేది. కరుణ చాల విషయాలు అందంగా చెప్తుంది. విసుగుపుట్టకుండా చెబుతుంది. కొందరి ఆడవాళ్ళ జ్ఞానం హద్దుల్లోనే వుండి పోతుంది. అదేదో గొప్పతనం అని భావించే వాళ్ళుకూడ చాలమంది వున్నారు. కాని కరుణ చాల విషయాలను గురించి మాట్లాడుతూ వుంటుంది. చాలసార్లు గదిలోకి గాలి రాకపోతే తోటలో కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు. యిలా చాలరోజులు గడిచిపోయిన తర్వాత తనకు అనిపించింది "కరుణ తనకు చాల దగ్గరగా వచ్చేసిందని."

రెండో స్మృతి.—తనూ భాస్కర్రావు కరుణ సినిమాకు వెళ్ళారు. తనైతే సినిమా సరిగ్గా చూడలేదుగాని కరుణను చాల పరిశీలనగా చూశాడు. చాలసేపు చూసిన తర్వాత "కరుణ చాలా అందంగా వుంటుంది" అనుకున్నాడు. వెంటనే శరీరంలో ఏదో విద్యుత్ ప్రవాహం, కోరికల పొంగు. కరుణ చేతిని తన చేతిలోకి తీసుకోవాలనిపించింది కాని భయం. కరుణ ఏమైనా అనుకుంటుందేమో? భాస్కర్రావు చూస్తాడేమో? ఇవేమీ పట్టనట్లు సినిమా చూస్తోంది కరుణ.

సినిమా అయిపోయిన తర్వాత రోడ్డుమీద నడచి వస్తున్నారు ముగ్గురూ. తన ప్రక్కనే నడుస్తూ అంది కరుణ "నువ్వు సినిమా సరిగ్గా చూడలేదు." ఉలిక్కిపడ్డాడు తను. "అబ్బే చూశాను నువ్వేసరిగా చూడలేదు" అన్నాడు తడబడుతూ. కరుణ పకపక నవ్వింది. తను నవ్వలేకపోయాడు. కరుణ తనను ఎలా పసిగట్టింది? తన బలహీనత్వం ఎలా కనిపెట్టేసింది.

ఆలోచనలు కనిపెట్టే యంత్రమా! నీ పేరే ఆడదికాదు గదా!

తనకు ఈ ఆలోచనలు ఎలా వచ్చాయి? కరుణ తనతో చనువు వున్నంత మాత్రాన తనకు అటువంటి భావనలు ఎలా కలిగాయి? కరుణ తనను గురించి నీచంగా అనుకుంటే భరించలేడు. ఆమె చుట్టూ అల్లుకున్న మంచితనం అటువంటిది. ఆరాత్రి తనకు చాలసేపు నిద్రపట్టలేదు. మనిషికి మనిషికి మధ్యవున్న సంస్కారం ఆ రాత్రి తనను నిద్రపోనీయలేదు, మనసుమీద ఏవో ముద్రలు చప్పుళ్ళు చేస్తూనే వున్నాయి.

మూడో స్మృతి. అందమైన సాయంత్రం ఒళ్ళు విరుచుకుంటోంది. సూర్యుడు యింటికి వెళ్తున్న పక్షులకు సన్నని వెలుగులో దారి చూపుతున్నాడు

తనూ, కరుణ కొబ్బరి చెట్లమధ్య కూర్చుని వున్నారు. తనే అడిగాడు ధైర్యంచేసి "నన్ను గురించి నువ్వు ఏమనుకుంటున్నావ్?" కరుణ కొంచం సేపు కళ్ళల్లోకి సూటిగా చూసి అంది "ఎందుకలా అడిగావు?"

"అవసరం వుంది."

"ఆత్మీయత అల్లుకుంది. అభిమానిస్తున్నాను." కాని ఆ మాటలు

తనకు సంతృప్తి యివ్వలేదు. కని పెట్టింది కాబోలు "సంఘం వ్రాసిన సైన్‌బోర్డు ఏదీ నీకు తగిలించటానికి నాకు యిష్టంలేదు."

తను ఆలోచించసాగాడు. చాల మంది ఆడవాళ్ళు మనసులో ఏదో విషయాన్ని గురించి భయపడుతూ వుంటారు. ఆ భయాన్ని ఆత్మవంచన చేసుకొని సంఘ నియమాన్ని పాటించటం అని పేరు పెట్టుకొంటారు.

కరుణ అటువంటిది కాదు. తనకు సంతోషమే. తను సూటిగా అడిగాడు "నన్ను గురించి నువ్వు భయపడటం లేదా ?"

"నువ్వు చాల మంచివాడివి. నిన్ను గురించిన భయం నీకు ఎక్కువ. నేనెలా భయపడతాను?"

తను ఆశ్చర్యపోయాడు.

ఇంకా అంది "నీతో వున్నంతసేపు ఆడదాన్నే అని మాటి మాటికి గురుకు తెచ్చుకొనే ఆడదాన్ని కాను నేను."

చాలమంది ఆడవాళ్ళు నలుగురిలో తాము ఆడవాళ్ళమేనని గుర్తు చేసుకొంటూ మోసగించుతూ మోసగించుకొంటూ వుంటారు.

తనకు చాలా తృప్తిగా వుంది. ఎంతో హాయిగావుంది. ఆ రాత్రి ఎంతో హాయిగా నిద్రపట్టింది. నిన్నటి రాత్రి ఆందోళనకు ఈ రాత్రి హాయికి ఎంత దూరం ?

నాలుగో స్మృతి. భాస్కరరావు అడిగాడు "కరుణను గురించి నీ అభిప్రాయం ఏమిటి ?"

"కరుణ చాల మంచిది. తెలివి గలది" చెప్పాడు తను.

"నువ్వు కరుణను పెళ్ళిచేసుకో."

ఆశ్చర్యపోయాడు తను. వది నిమిషాలవరకు ఏమీ చెప్పలేకపోయాడు. తరువాత అన్నాడు. "కరుణమీద నాకు ఆ ఉద్దేశంలేదు."

ఈసారి ఆశ్చర్య పోవటం భాస్కరావు వంతు అయింది. చాలసేపటికి అన్నాడు "మీయిద్దరి విషయంలోనేను పొరబడ్డాను."

అంటే భాస్కరావుతనవి, కరుణని గమనించుతున్నాడన్నమాట. ఆడపిల్ల పెళ్ళి బాధ్యత గలవాడు ఎవరు ఊరుకోగలరు ?

తనూ, కరుణ ప్రేమించుకున్నామని భాస్కరావు అనుకొని వుంటాడు. తనకు అభావం కలటంలేదు. పెళ్ళి అనగానే నిర్లిప్తత ఏర్పడుతోంది.

ఆ రోజు ఆస్కార్‌వైల్డ్ వాక్యం చాలసార్లు గుర్తుకువచ్చింది. "ఎక్కువ మంది మోసగించి ప్రేమ జీవితంలో ప్రవేశించి మోసగించుకొని నిష్క్రమించుతారు."

కరుణ, తను ప్రేమించుకోలేదు. పెళ్ళి చేసుకోరు. కాని స్నేహం, ఆత్మీయత, ఒకళ్ళనొకళ్ళు అభిమానించుకోవటం — వీటికి సంఘ వ్యవస్థ ఆధారం కావాలంటే తను యిష్టపడడు. ఆ రోజు డైరీలో వ్రాసు

కున్నాడు. భాస్కర్రావు ప్రకారం చేస్తే పైన్ట్ చెప్పిన మాటికి నాకు తేడా వుండదు. నేను అలా మారలేను. తనలోవున్న పవిత్రభావం చల్లటి వెన్నెల. మెత్తటి మంచులాంటిది. వీటిని వదిలపరచుకోటానికి కొంత మంది పూర్వులముందు తలవంచవల సిన అవసరం లేదు.

మరొకస్మృతి - పెళ్ళి పందిరి. సన్నాయి వాద్యం మధురంగా విన పడుతోంది. ముగ్ధలా పెళ్ళి పీటలమీద కూర్చునివుంది కరుణ. గంభీరత్వం ముఖంలో స్పష్టంగా కనబడుతోంది. ప్రక్కనే రాంబాబు కూర్చున్నాడు. కొంచం ఎర్రగా, సన్నగా వున్నాడు. అందంగానే వున్నాడు. కరుణ జీవితం హాయిగా గడిచిపోగలదు ఆ రోజు తను ఏ రోజూ పొందని సంతోషం పొందాడు. కరుణ సుఖంగా వుండాలని ఆమె నిత్యజీవితం కుసుమాలై వికియా లని ప్రార్థించాడు.

తరువాత తను ఆ ఊళ్ళో ఎక్కువ రోజులు లేడు. తను పనిచేసే ఆఫీసు మద్రాసుకు వెళ్ళిపోటంతో తనూ వెళ్ళిపోవలసి వచ్చింది.

• • •

గూర్ఖా గేటుతీసి సలాం చేశాడు కారు గేటుగుండా వెళ్ళి పోర్టికోలో ఆగింది. నౌకరువచ్చి కారు డోరు తెరిచాడు. లాక్‌చేసి "కీ" చేతిలో యిస్తూ శంకరం చేయిపుచ్చుకుని నడిచాడు.

అది రెండంతస్తుల భవనం. అంతకు ముందు యిక్కడ ఓ చిన్న పెంకు టిల్లు వుండేది. కాని యిప్పుడు అంద మైన భవనం వెలిసింది. ముందు లాన్లు అందంగా ఒళ్ళు పెంచుకొం టున్నాయి. యింకొంచం దూరంగా అశోకాలు గర్వంగా పెరిగి ఆకాశం వంక చూస్తున్నాయి. యింకా చాల రకరకాల అందమైన మొక్కలు వున్నాయి. వీటన్నిటికి మధ్యగా ఓ పౌంటెన్ రంగునీళ్ళతో ముగ్ధలా వుంది.

"భాస్కర్రావు చాల సంపాదించాడు కాబోలు" అనుకున్నాడు శంకరం. లోపలకు వస్తూనే భాస్కర్రావు అరి చాడు "కరుణా ఎవరు వచ్చారో చూడు."


లోపలనుంచి కరుణ వచ్చి శంకరం వంక ఆశ్చర్యంగా చూసి "శంకరం" అంది.

"బ్రతికించావ్. గుర్తుపడతావో లేక పొమ్మంటావోనని చాల భయ పడ్డాను." అన్నాడు శంకరం నవ్వుతూ.

"అంతా నీలానే వుంటారను కుంటావు" కరుణ జవాబిచ్చింది.

"సరేగాని. ఎలావున్నావ్ కరుణా?" అడిగాడు శంకరం. "మీ అందరి దయవలన చాల బాగున్నాను. కూర్చోండి, యిప్పుడే వస్తాను." అని లోపలకు వెళ్ళింది.

భాస్కర్రావు బాత్‌రూమ్‌వైపు దారి




తీశాడు. సోఫాలో కూర్చున్నాడు శంకరం.

కరుణ బొద్దుగా మారింది. కొంచం లావెక్కి అలా కనబడుతూ వుండవచ్చు. అయినా అప్పటికీ యిప్పటికీ చాల తేడా కనబడుతోంది. పెద్ద రింగులు పెట్టుకుంది. మెడలో మంగళసూత్రంతోపాటు పెద్ద లాకెట్ వ్రేలాడుతోంది. ప్రక్కపాపిడి తీసి మరింత అందంగా కనబడుతోంది. అంతకుముందు కరుణ సహజంగా అందంగా వుండేది. కాని యిపుడు ఎక్కువ అందంగా అలంకరించుకున్నట్లుగా కనబడుతోంది. కరుణ వయస్సు ఏమీ పెరిగినట్లు కనబడటం లేదు.

కొంతమంది ఆడవాళ్లు అంతేనేమో! అనుకున్నాడు శంకరం.

చుట్టూ చూశాడు. గోడల మీద అక్కడక్కడ పెయింటింగ్స్ ఫ్రేముల్లో వున్నాయి. అక్కడక్కడ కొన్ని ఫొటోలు వున్నాయి. అందులో ఓ ఫొటోవంక చాలసేపు చూస్తూ కూర్చుండిపోయాడు శంకరం. అది రాంబాబు ఫొటో. పెళ్ళి అయిన క్రొత్తలో తీసివుంటారు. అలాగే సన్నగా బక్కపలుచగా వున్నాడు.

భాస్కర్రావు బాత్‌రూమ్‌లోనుంచి వస్తూ "నువ్వుకూడ స్నానం చేసిరా. తర్వాత భోజనం చేసి మాట్లాడుకుందాం." అన్నాడు.

కరుణ వచ్చి టవల్ అందించింది. బాత్‌రూమ్‌కి దారి చూపుతూ అడిగింది కరుణ "నువ్వు చాల చిక్కిపోయావు ఎందుకని?"

"మద్రాసులో కాస్త ఎక్కువగా తింటున్నానులే అందుకని." కరుణ వక

పక నవ్వింది. మొత్తానికి బుద్ధి యింకా పోలేదు." అంటూ వెళ్ళిపోయింది.

అంతకు ముందయితే యింకా చాల సేపు నిలబడి ఎన్నో కబుర్లు చెప్పేది. ఇపుడు చాల గంభీరంగా మారిపోయింది. బహుశా ఆడవాళ్ళు పెళ్ళి కాగానే అలా మారిపోతారేమో!

డైనింగ్ టేబిల్ ముందు ముగ్గురూ కూర్చున్నారు. వంటమనిషి వడ్డించుతున్నాడు. కరుణను పరిశీలించుతున్నాడు శంకరం. కరుణ మౌనంగా తింటోంది. ముఖం గంభీరంగావుంది. ఏవో ఆలోచనలలో వున్నదని గమనించాడు.

"డబ్బు సంపాదించటం చాల తేలికోయ్" అన్నాడు భాస్కర్రావు.

"నాకు చాల కష్టం" అన్నాడు శంకరం.

"ప్రయత్నించి చూడు. చాల తేలిక."

శంకరం అన్నాడు" డబ్బు సంపాదించటానికి అంటా తెలివితేటలు పెట్టుబడి పెడతారు. కాని అవి కొంతమందికే దక్కుతుంది. నాలాంటి వాళ్ళకు మాత్రం కాదు."

"ఎవరికైనా ఒకటే. తెలివితేటలు పద్ధతుల ప్రకారం వుంటే" కరుణ కల్పించుకొని అంది. "అన్నయ్య చాల మారిపోయాడు శంకరం. అంతకు ముందు ఎపుడూ డబ్బుని తిడుతూ వుండేవాడు. యిపుడు దానిని సంపాదించాలని నిత్యమూ ప్రయత్నం చేస్తున్నాడు."

"అవును, ఎందుకు ప్రయత్నించకూడదు? దీనివలన ఏవే విలువలు వచ్చాయో ఈ నాల్గు సంవత్సరాలలో తెలుసుకున్నాను."

శంకరం ఆలోచించసాగాడు. నిజమే బాహ్యంగా డబ్బు చాల అస్తిత్వం తెచ్చిపెడుతుంది. విలువగా బ్రతకటానికి - విలువలు తెచ్చిపెట్టటానికి - కొన్ని పనులు ధైర్యంగా చేయటానికి, చేసిన వాటిని కొన్ని తప్పించటానికి డబ్బు పనికివస్తుంది.

వీళ్ళద్దరికి డబ్బు కొంత అతిశయాన్ని తెచ్చిపెట్టింది అనుకున్నాడు శంకరం.

టేబిల్ మీద డిష్లు అటు యిటు కదులుతున్నాయి. శంకరం ఎక్కువగా కరుణని గురించే ఆలోచించుతున్నాడు.

భోజనం అయిన తర్వాత శంకరం బాల్కనీలో కూర్చున్నాడు. బాల్కనిలోనుంచి తోట మరింత అందంగా కనబడుతోంది. చల్లటిగాలి వస్తోంది.

"నువ్వు కొన్ని అభిప్రాయాలు మార్చుకోవాలి" అన్నాడు భాస్కర్రావు కూర్చుంటూ.

"ఏ విషయంలో" అడిగాడు శంకరం.

"జీవితం విషయంలో - కొన్ని సరిపెట్టుకోవటం నేర్చుకోవాలి. శంకరం ఏదో చెప్పబోయే లోపల

నౌకరు వచ్చి భాస్కర్రావుతో అన్నాడు. "మిమ్మల్ని ఎవరో ఫోన్‌లో పిలుస్తున్నారు బాబయ్యా." "ఇపుడే వస్తాను వుండు." అని భాస్కర్రావు క్రిందకు వెళ్ళి కొన్ని నిమిషాలలో పైకివచ్చి అన్నాడు. "చాల అర్జంటు పని తగిలింది. రెండు గంటలలో వచ్చేస్తాను. ఏదో టెండరు విషయం ఇంజనీర్‌తో మాట్లాడాలి. ఈ రాత్రి దాటిపోతే మరొకడు కొట్టేస్తాడు. నువ్వు పడుకో. నేను త్వరలో నే వచ్చేస్తాను."

శంకరం తలవూపాడు.

మరికొన్ని నిమిషాలలో భాస్కర్రావు కారు స్టార్టు చేసుకు వెళ్ళిన మోత వినిపించింది.

డబ్బున్న భాస్కర్రావుకి క్షణం తీరికలేదు అనుకున్నాడు శంకరం. కరుణ బాల్కనీలోకి వచ్చింది. వస్తూనే అంది "అన్నయ్యకు రాత్రులు కూడ తీరికలేదు."

శంకరం నవ్వి అన్నాడు "రాంబాబు కనబడటంలేదే?"

"అన్నయ్యను అడక్కపోయావు" నిర్లిప్తంగా అంది కరుణ.

"నిన్ను అడగటంలో తప్పు లేదుగా."

"తప్పులేదు. క్యాంపుకు వెళ్ళారు. నెలలో ముప్ఫై రోజులు ఆయనకు క్యాంపులే."

"రాంబాబు ఆ ఉద్యోగం మానివేశాడా!"

"అన్నయ్యే మాన్పించాడు. ఇద యితే మంచి హోదా వుంటుందని యిప్పించాడు. డబ్బుగలవాడు కదూ! ఏమైనా చేయగలడు."

కరుణ మాటలలో నిరాశ కని పెట్టాడు శంకరం. ఆమె ఏదో అసంతృప్తిలో మ్రగ్గుతోందని ఆమె అల సత్వానికి కారణం అదే అని అనుకున్నాడు.

ఛైర్‌లో వెనక్కి వాలి అంది కరుణ "నాకు పాత రోజులే హాయిగా వున్నాయి."

"ఎందుకని?" అడిగాడు శంకరం.

"అపుడు మనిద్దరం లోటులో కూర్చుని ఎన్నో కబుర్లు చెప్పుకొనే వాళ్ళం. ఎన్నో సినిమాలు చూశాం, ఎన్నో పార్కులు తిరిగాం. కాని యిపుడు ఆ ఆనందం లేదు."

---

- ఒక తిండి పోతారావుగారు ఫ్రెండ్స్‌తో పందెంకట్టి మూడు డజన్ల ఇడ్లీలు, రెండు డజన్ల దోశెలు, ఒక పాతిక అరటిపళ్ళు ఆరగించారు. లేచి వెళ్ళేముందు స్నేహితుల్తో "ఈ సంగతి మా యింటి దగ్గర తెలియనివ్వకండిరా, ఇప్పుడింటికెళ్తే భోజనం వుండదు" అన్నాడు.

"పెళ్ళయిన తర్వాతకూడానా?"

"హా- పెళ్ళి-" కరుణ నిట్టూర్పు విడిచి అంది. "పెళ్ళిఅయిన వాళ్ళంతా సుఖంగా వుండరు. కొందరు సుఖం పోగొట్టుకోటానికే పెళ్ళి చేసుకుంటారు. నాపట్ల అంచే జరిగింది."

"డబ్బు సంపాదించి లక్షాధికారి అయిన అన్న. ఆఫీసరు హోదాగల్గిన భర్త వుండగా...."

కరుణ మధ్యలోనే అంది "డబ్బు యిచ్చే సుఖ శాంతులకు మించి యింకా మనసుకు - మనిషికి కావలసినవి చాల వుంటాయి."

కరుణ మనసులో ఏదో అగాధం వుందని గమనించాడు శంకరం. బహుశా రాంబాబు కారణం కావచ్చు. కొంతమంది భర్తలు భార్యల్ని నిర్లక్ష్యంచేస్తూ అదేదో గొప్పతనం అన్నట్లుగా భావించుతారు. ఆఫీసు కాగితాలలోను - యింకా వ్యవహారాలలోనుపడి పెళ్ళాం ఓ మామూలు వస్తువనుకొనే వాళ్ల చాలమంది వున్నారు. బహుశా రాంబాబు అలా మారిపోయాడా? రాంబాబుమీద చాల కోపం వచ్చింది శంకరానికి. పెళ్ళాన్ని సుఖపెట్టలేని వాడికి డబ్బు, హోదా ఎందుకు?

రాంబాబుతోను కరుణ జీవితం ఎంతో బాగా వుంటుందని తను ఎన్నో సార్లు అనుకున్నాడు - కాని యిలా జరగటానికి కారణం?

"నువ్వు ఎప్పుడైనా పాపం జీవితం కావాలని కోరుకున్నావా?"

శంకరం తడబడ్డాడు మళ్ళీ కరుణే అంది "నువ్వు నాకు కొన్ని వందల సార్లు గుర్తుకువచ్చావు. మనం గడిపిన రోజులు గుర్తుకు తెచ్చుకొంటూవుంటే మనసులో ఏదో వెలితి."

శంకరానికి ఆమె మాటలు అర్థం కాలేదు. ఏవేవో ఆలోచించుతున్నాడు.

కరుణ బద్ధంగా ఒళ్లు విరుచుకొని




స్టాకిస్టు : సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, రంగోపాల్ వీధి, విజయవాడ-1

శరీరాన్ని ఒంపులు వచ్చేట్లుగా కదిల్చి చేతుల్ని కుర్చీకి రెండువైపులా నిర్లక్ష్యంగా వదిలి అంది "జీవితంలో ఒకొక్కొక్కప్పుడు చాల పోగొట్టుకుంటాము తెలియకుండా. కాని తరువాత వాటి విలువ తెలిసినపుడు కలిగేబాధ ? విన్ను తలచుకున్నపుడల్లా నాకు అటువంటి బాధే కల్గుతుంటి.

"ఎందుకు" అడుగుదామను కున్నాడు శంకరం. కాని అడగలేక పోయాడు. భాస్కర్రావు వున్నంత సేపు కరుణలో ఎటువంటి నిర్లక్ష్యమూ లేదు. కాని యిపుడు ఎందుకు యిలా మారిపోయింది?

"కరుణా వెళ్ళి పడుకో — రేపు మాట్లాడుకుందాము."

"యింకా నీకు చాల కబుర్లు చెప్పాలని వుంది."

"రేపు చెప్పుకుందాం, ప్లీజ్, వెళ్ళి పడుకో."

కరుణ బద్ధకంగా మరొకసారి ఒళ్ళు విరుచుకొని లేచింది. శంకరం తన గదిలోకి వచ్చి మంచంమీద పడుకున్నాడు.

కిటికీలోంచి చూశాడు. ప్రకృతి తోటలో వెన్నెల్ని పారబోసుకొంటోంది. మరికొంత వెన్నెల కిటికీ లోనుంచి పాకుతూ లోపలకు రావటానికి ప్రయత్నిస్తోంది. శంకరాన్ని ఆలోచనలు ముసురుకున్నాయి. రాంబాబు కరుణ జీవితాన్ని పాడుచేస్తున్నాడు. అంతేకాదు రాంబాబు బహుశా యిక్కడికి అసలు రాడేమో! భాస్కర్రావు డబ్బు కరుణకి రాంబాబుకి మధ్య అగాధం ఏర్పరచి వుంటుంది. అలా జరిగినపుడు భాస్కర్రావు గౌరవం, డబ్బు, స్వార్థం. చాల సరసు కరుణ జీవితం నాశనం అయిపోయింది అనుకున్నాడు. మరో అరగంట తర్వాత బెడ్‌లైట్ క్రీనీడలో ఏదో ఆకారం కదులుతున్నట్లుగా వుంది. శంకరం కళ్ళువిప్పి పరిశీలనగాచూసి "ఎవరూ?" అన్నాడు.

సమాధానం లేదు కాని మరికొన్ని క్షణాలలో లైటు వెలిగింది. అక్కడ కరుణ నిలబడివుంది.

"ఏమిటి?" అడిగాడు శంకరం అసహనంగా.

"నీకు మంచినీళ్లు కావాలేమోనని వచ్చాను." కరుణ అంది.

"కావాలంటే నేనే పిలిచేవాడ్ని. నువ్వు వెళ్ళి పడుకో."

"ఏం, నీకు నిద్రవస్తోందా?"

"అవును."

"నాకు నిద్ర రావటంలేదు. కళ్ళు మంటలు పుడుతున్నాయి. ఆలోచనలతో తలనొప్పి వచ్చేట్లుగా వుంది."

"రేపు మాట్లాడుకుందాం వెళ్ళు" శంకరానికి తెలియకుండానే కఠినత్వం వచ్చింది.

కరుణ తలుపులవరకు వెళ్ళి మళ్ళా వెనక్కి తిరిగివచ్చి "నాకు నిద్రపట్టటంలేదు. నేను యిక్కడే వుంటాను." అని అక్కడున్న కుర్చీలోకూర్చుంది.

శంకరం సందిగ్ధావస్థలో పడ్డాడు. కరుణ యింత మొండిగా ప్రవర్తిస్తుం దనుకోలేదు. మంచంమీదే కూర్చుని అడిగాడు.

"రాంబాబు క్యాంపుకు వెళ్ళి ఎన్ని రోజులైంది."

కరుణ పెదవులమీద నీరసంగా నవ్వు మెదిలింది. అంది "ఆయనకు నెలలో అన్నీ క్యాంపులే. అన్నయ్యకు అన్నీ కాంట్రాక్టులే. వీళ్ళిద్దరూ నా కోసం అహోరాత్రులు శ్రమించి సంపాదించుతున్నారు."

అలా మాట్లాడేటపుడు ముఖంలో పేలతనం కప్పిపుచ్చటానికి కరుణ ఎన్నిరకాల ప్రయత్నాలు చేసిందీ కని పెట్టాడు శంకరం.

"నువ్వు ఏమీ అనుకోనంటే ఒక్క విషయం అడుగుతాను."

"తెలుసు రాంబాబుని గురించే అడుగుతావు."

"అవును."

"ఆయన చాల మంచివాడు. నేనంటె ఆయనకు చాల యిష్టం. చూస్తున్నావుగా నన్ను ఈ బంగారు మేడలో యిన్ని సెట్టెలమధ్య సుఖంగా వుండమని ఆయన అక్కడ కష్టాలు పడుతున్నాడు. ఆ గొడవ ఎందుకుగాని ఏమైనా కబుర్లు చెప్పు."

"ఏమి చెప్పను?"

"ఈ నాలుగు సంవత్సరాలనుంచి నన్ను గురించి నువ్వు ఏమీ అనుకో లేదా?"

"ఏమున్నాయి అనుకోటా - నువ్వు చాల సుఖంగా వున్నావని ఎపుడూ అనుకొంటూ వుంటాను."

"చూస్తున్నావుగా నా సుఖం - ఇందులో నీ బాధ్యత ఎంత వుందో ఆలోచించు."

కరుణ కళ్ళల్లోకి నిశితంగా చూసి, లేచి నిలబడి కిటికీ దగ్గరగా నడిచాడు. తోట నిశ్శబ్దంగా వుంది. ఆ నిశ్శబ్దపు ఒడిలో వెన్నెల అసహ్యంగాను, భయం గాను కనబడింది.

"నాబాధ్యత ఏమీలేదు. నాఆత్మను, నైతిక విలువలను నేను ఏనాడు మోస గించలేదు"

"ఆ బలహీనమైన వాటితోనే నన్ను కవ్వించి మాట్లాడకుండా చేశావు"

"ఆ విషయంలో నువ్వు పొర బడ్డావు. నీ అంతర్యాన్ని నువ్వు కనబడనీయలేదు"

"అబద్ధం" కరుణ గట్టిగా అరిచి శంకరం దగ్గరగావెళ్ళి చొక్కాపట్టు కొని గుంజుతూ "నువ్వుకూడ నా జీవితం నాశనంచేసిన వాళ్ళలో ఒక డివి. నువ్వు రాక్షసుడివి."

కరుణ అలా చొక్కా గుంజుతూ గట్టిగా అరుస్తూ పిచ్చిదానిలా వూగిపో సాగింది. శంకరం ఆమెవంక అయో మయంగా చూడసాగాడు. ఆమె చేతి లోని చొక్కాను తప్పించుకోడానికి ప్రయత్నం చేశాడు కాని కుదరలేదు.

కొంచంసేపటికి ఆమె ఉద్రేకం